


## విద్యార్థులు క్రమశిక్షణతో

# ఉన్నత స్థానాలకు వెళ్లాలి

- నేటి బాలలే రేపటి భావిభారత పౌరులు
- శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





**అనంతపురం డిసెంబర్ 07 నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో తొలిసారి నిర్వహిస్తున్న తల్లిదండ్రులు -ఉపాధ్యాయులసమావేశాలలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుఆదేశాల ప్రకారం శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం, సిద్ధారాంపురం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం"పథకం కింద విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే శ్రావణి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ భావి భారత పౌరులైన విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు బాటలు వేస్తూ,విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు,టీచర్లతో పాటు తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరమని పేర్కొన్నారు.టీచర్లు విద్యను బోధించి,విద్యాబుద్ధులు నేర్పిస్తారని,పిల్లలు సమాజం పట్ల క్రమశిక్షణతో మెలిగేందుకు తగు జాగ్రత్తలు తల్లిదండ్రులు తీసుకోవాలని తెలిపారు.మొక్కయి వంగానిది మానై వంగున .... అనే మహనీయులు మాటలను గుర్తు చేశారు.రాష్ట్రంలోని ప్రతి పాఠశాల అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తల్లిదండ్రులు ను భాగస్వాములను చేస్తూ, సమావేశం ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే బండారు శ్రావణి తెలిపారు.పాఠశాల ల్లో మౌలిక వసతులు - విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ప్రణాళికలు ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిపారు. ఇక నుంచి తల్లిదండ్రులు-టీచర్ల భాగస్వామ్యం తోనే ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను పరిశీలించి విద్యార్థులను వారి సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు,

# ఉపాధ్యాయుల చేతిలోనే..




## అనంతపురం జిల్లాలో రైతాంగం పరిస్థితి

# అగమ్య గోచరంగా మారింది

- కూటమి ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలి
- ఈ 13 తేదీన వైసిపి పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళన
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, తలారి రంగయ్య

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 07 : నవభూమి** అనంతపురం జిల్లాలో రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో అతివృష్టి, అనావృష్టి కారణంగా రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు.పండిన కొద్దిపాటి పంటలకు కూడా గిట్టుబాటు ధర అందడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు, దళారులు కుమ్మక్కయ్యారు. వరి, మొక్కజొన్న, వేరుశనగ, పత్తి ఇతరత్రా పంటలకు మద్దతు ధర ప్రకటించినా అందుకు అనుగుణంగా అమ్ముకునే పరిస్థితి లేదు. గత ఏడాది వరి ధాన్యం క్వింటాల్ ధర రూ.2700 నుంచి రూ.2800 ఉంటే ఇప్పుడు రూ.1700 వరకు మాత్రమే పలుకుతోంది.రైతాంగం తరపున వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యాచరణ ప్రకటించారు. ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నుంచి రైతులతో కలిసి కలెక్టరేట్‌కు ర్యాలీగా బయలుదేరి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్నట్టు అనంతపురం వైసీపీ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రాం రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య పేర్కొన్నారు. శనివారం అనంతపూర్ నగరంలోని రెండవ రోడ్ లోని వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య లు మాట్లాడుతూజిల్లాలోని అన్ని నియోజకవర్గాల వైసీపీ సమన్వయకర్తలు ప్రత్యేక దృష్టిపెట్టి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులను భాగస్వామ్యం చేసుకుని అనంతపురంలో జరిగే నిరసన కార్యక్రమం ర్యాలీకి రావాలని వారు పిలుపునిచ్చారు.అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందన్నారు.ఈనెల 13న రైతు సమస్యలపై నిర్వహించే ర్యాలీలో కూటమి భాగస్వామ్య పార్టీలు కాకుండా అన్ని పక్షాల నాయకులు,మేధావులు, రైతు సంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసింది అన్నారు.పండిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేదని విమర్శించారు.జిల్లాలో కిసాన్ రైలును పునరుద్ధరించాలన్నారు.వైసీపీ హయాంలో కిసాన్ రైలు లో50 శాతం సబ్సిడీతో రైతుల పండించిన పండ్లను ఇతర ప్రాంతాలకు తరలించేవారున్నారు.జిల్లాలో పండ్ల తోటలు అధికంగా ఉన్నాయని గిట్టుబాటు ధరతో పాటు మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు.కిసాన్ ఉడాన్ కింద వినామాల ద్వారా సరుకు తరలించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని హెచ్ఎల్సీ ఆధునికీకరణ చేయాలని మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల చేతిలోనే ఉంది

- ప్రైవేటు స్కూళ్లకంటే ఉత్తమంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే
- విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టి వ్యసనాలకు దూరంగా ఉండాలి
- కొంతమంది డ్రగ్స్ ను కూరగాయల్లా సాగు చేస్తున్నారు
- రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాట వినబడకుండా ఉండేందుకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశాం
- మెగా పేరెంట్స్ %-%టీచర్స్ సమావేశంలో సీఎం చంద్రబాబు వెల్లడి
- బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో తరగతులను సందర్శించి విద్యార్థులతోముచ్చటించిన ముఖ్యమంత్రి
- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన చంద్రబాబు








**బాపట్ల – నవభూమి :** పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని అన్నారు. బాపట్ల మున్సిపల్ స్కూల్ లో జరిగిన మెగా పేరెంట్స్–టీచర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి సమావేశాలు నిర్వహించడం దేశంలోనే తొలిసారి. ఒకేరోజు రాష్ట్రంలోని 45 వేల పాఠశాలల్లో ఈ ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాము. ఈ సమావేశాల్లో దాదాపు 1 కోటి 20 లక్షల మంది తల్లిదండ్రులు ,విద్యార్థులు పాల్గొనడం సంతోషకరం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,ప్రభుత్వం సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలకడం శుభ పరిణామం. అందరం కలిసి పని చేస్తే అద్భుతమైన లక్ష్యాలను సాధించవచ్చు. ఇకపై ప్రతి ఏడాది డిసెంబర్ 7వ తేదీన ఈ ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తాము. మనిషి పుట్టిన నాటి నుండి చనిపోయే వరకు కొత్త విషయాలు తెలుసుకుంటూనే ఉండాలి. చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను ఎప్పుడూ మర్చిపోకూడదు. నేను ఇప్పటికీ చిన్నప్పుడు విద్య నేర్పించిన గురువులను గుర్తుచేసుకుంటూ ఉంటాను. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో విజన్ 2020 లక్ష్యంతో హైదరాబాదు ను అభివృద్ధి చేసి చూపించాను. ఇపుడు స్వర్ణాంధ్ర– 2047 లక్ష్యంతో ముందుకెళు_న్నాను.విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి:విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత ఉన్నత స్థాయికి చేరుకోవాలి. బాగా చదువుకుంటే సంపదను సృష్టించవచ్చు. టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ కార్డులు , ప్రోగ్రెస్ కార్డులతో పాటు విద్యార్థుల అటెండెన్స్ సమాచారాన్ని ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేస్తాము. తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు నిరంతరం పిల్లలను గమనిస్తూ ఉండాలి. తల్లిదండ్రులు పిల్లల చదువును పర్యవేక్షించాలి. మీ పనుల్లో మీరు ఉండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయొద్దు. పిల్లలు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు స్మార్ట్ ఫోన్ లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులే చూసుకోవాలి. అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా అప్రమత్తంగా ఉండాలి. తెలియని వ్యక్తులకు సెల్ ఫోన్లలో ద్వారా సందేశాలు పంపడం, ఫోన్లలో అశ్లీల దృశ్యాలు చూడడం ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సాంకేతికతను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి.డగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల నుంచే ప్రారంభం కావాలి:గంజాయిని కొంతమంది ఇంట్లోనే సాగు చేస్తున్నారు. పెరట్లో కూరగాయ మొక్కల్లా పండిస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ ,గంజాయి అక్రమ రవాణాను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశాము. గంజాయి వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తాము. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్ అనే మాట రాష్ట్రంలో వినబడకుండా చేస్తాము. మన దేశ గొప్ప సంపద కుటుంబ వ్యవస్థ :కుటుంబ వ్యవస్థ మనదేశానికి లభించిన అద్భుతమైన సంపద. జపాన్, అమెరికాలాంటి దేశాలలో ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత పిల్లలు సంపాదించుకొనే చదువుకోవాలి. పిల్లలు బాగా చదువుకుని వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి చేరుకోవాలి. మాతృదేవోభవ %–%పితృదేవోభవ– ఆచార్యదేవోభవ అని పెద్దలను మనం గౌరవిస్తాము. విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థులు ఆటపాటలతో పాటు ఆనందంగా చదువుకోవాలి. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం కలుగుతుంది. గతంలో 11 డీఎస్సీ నిర్వహించి 1.50 లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాము. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి భవనాలను పూర్తి చేస్తాం. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లైబ్రరీలు, డిజిటల్ ల్యాబ్ ను ఏర్పాటు చేస్తాము. వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికే అన్ని పనులు పూర్తిచేస్తాము.విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి :బాపట్ల మున్సిపల్ హైస్కూల్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. క్లాస్ రూమ్ లను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేశారు.బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి పిల్లల మీద ఆధారపడి ఉందని ఆయన అన్నారు. పాఠశాలల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అవసరమైన డిజిటల్ లైబ్రరీకి నిధులు మంజూరు చేస్తామని ఆయన అన్నారు.బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయడం అందున మొదటిగా బాపట్లలో ఏర్పాటు చేయడంచాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ వన్ గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఆయన అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించడానికి అనేక సంస్కరణలు చేపడుతున్నారని ఆయన అన్నారు.తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. బాపట్ల మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు ఎస్.కె జాను 9వ తరగతి విద్యార్థి మాట్లాడుతూ తమ పాఠశాలలో కంప్యూటర్ల ల్యాబ్ కావాలని కోరింది. ఈ సందర్భంగా 10వ తరగతి చెందిన డి. సంతోష్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆడుకోవడానికి క్రీడా కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. 10వ తరగతి చెందిన విద్యార్థి కె.అఖిల్ తల్లి ఝాన్సీ ముఖ్యమంత్రితో మాట్లాడుతూ నా కుమారుడు 10వ తరగతి చదువుతున్నాడని, 10వ తరగతి తరువాత ఏమి చేయాలో తమకు తెలియటం లేదని ముఖ్యమంత్రి తెలియజేశారు. స్పందించిన ముఖ్యమంత్రి ఆమె కుమారుడు అఖిల్ ను పిలిచి మీ తల్లిదండ్రులు ఎప్పుడైనా నీతో మాట్లాడారా నీవు వారితో మాట్లాడావా అది ప్రశ్నిస్తూనే నువ్వేమి కావాలని అనుకుంటున్నావు అని ముఖ్యమంత్రి అడిగారు. పోలీసును కావాలనుకుంటునని అఖిల్ ముఖ్యమంత్రికి తెలియజేశారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ పోలీసు ఎందుకు కావాలను కుంటున్నావని ప్రశ్నించారు. అందుకు సమాధానంగా అఖిల్ సమాజ సేవ కోసం పని చేయాలనుకుంటున్నారని తెలియజేశారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ హేమామాలిని మాట్లాడుతూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 7 సంవత్సరాల క్రితం తరగతి గదుల నిర్మాణ పనులను ప్రారంభించి వదిలి వేశారని చెప్పారు. వాటిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రిని ఆమె త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖ ప్రచురించిన మనబడి మాసపత్రికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, సర్వ శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తదితరులు పాల్గొన్నారు.



## సానిగూడెంలో నిత్య సహాయ మాత దేవాలయ ప్రారంభం

### ప్రారంభించిన ఎమ్మెల్యే చింతమనేని .ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు







**దెందులూరు డిసెంబర్ 7 నవభూమి** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్గం వైపు పయనిస్తూ పెద్దలను గౌరవిస్తూ నీతి నిజాయితీలతో దయ.సేవా గుణం కలిగి జీవనం కొనసాగించాలని ఆర్సియం ఏలూరు అగ్ర పీఠాధిపతి మరియు విశాఖపట్నం అగ్రపీఠ పాలనాధికారి పొలిమేర జయరావు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ రావు అన్నారు. శనివారం దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన నిత్య సహాయ మాత దేవాలయాన్ని స్థానిక గ్రామ ఆర్.సి.యం చర్చి విచారణ కర్త రెవరెండ్ ఫాదర్ జోస్ పాల్ ఆధ్వర్యంలో ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు. దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకరతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాదర్ బిషప్ దివ్య పూజా బలి అర్పించారు. అనంతరం నూతన దేవాలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వందలాది మంది గురువులు. కన్యస్త్రీలు. విశ్వాసులు ఆధ్వర్యంలో సుపీరియర్ జనరల్ ఆఫ్ మిషనరీ ఆఫ్ కాంప్రెషన్ రెవరెండ్ బొబన్ కొల్లపల్లి విచారణ గురువులు అమ్మన్ రాజా. ఫాదర్ పీ బాల .ఫాదర్ మైకిల్ .పలువూరు ఫాదర్ల ఆధ్వర్యంలో నూతనంగా నూతన అంగులతో నిర్మించిన చర్చిని బిషప్ పొలిమేర జయరావు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో దెందులూరు శాసనసభ్యులు చింతామనేని ప్రభాకర్ తో పాటు సానిగుడెం గ్రామ మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నేత యలమర్తి శీను బాబు. సంఘ పెద్దలు రమణ . సంగతులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నిత్య సహాయ మాత దేవాలయాన్ని నిర్మించిన చర్చి నిర్మాణ కాంట్రాక్టర్ బాలిరెడ్డిని సంఘస్తులు ఫాదర్లు ఘనంగా సన్మానించారు ఈ చర్చి ప్రారంభోత్సవంలో వందలాది మంది క్రైస్తవులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహించారు



## ఉన్నత పాఠశాల క్రీడాస్థలం అభివృద్ధికి ఐదులక్షల

### రూపాయలు ప్రకటించిన తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు

- కొవ్వలి ఉన్నత పాఠశాల క్రీడా స్థలం అభివృద్ధికి ఐదు లక్షలు రూపాయలు ప్రకటించిన
- తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి
- కొవ్వలి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశంలో
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న పూర్వ విద్యార్థి గారపాటి సీతారామాంజనేయ చౌదరి

**దెందులూరు డిసెంబర్ 7 నవభూమి** దెందులూరు మండలం కొవ్వలి ఉన్నత పాఠశాల క్రీడా స్థలం అభివృద్ధికి ఐదు లక్షలు రూపాయలను అందజేయనున్నట్లు తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రకటించారు. దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎన్ శర్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి గారపాటి సీతారామాంజనేయ చౌదరి పూర్వ విద్యార్థిగా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల క్రీడా మైదానంలో నీళ్లు నిలువ ఉండటం వల్ల దోమల బెడద ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు ఆడుకోటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గారపాటి చౌదరి దృష్టికి కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు తీసుకువెళ్లారు. ప్రభుత్వం నుండి క్రీడా మైదానం మరమ్మతులు చేసేందుకు ఎటువంటి నిధులు వచ్చే అవకాశం లేకపోవడంతో మైదానం అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. వెంటనే స్పందించిన గారపాటి చౌదరి కొవ్వలి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థిగా క్రీడా మైదానం అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలను అందజేస్తానని గారపాటి చౌదరి ప్రకటించారు. పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు రంగోలి. ట్యాగ్ ఆఫ్ వార్ తదితర పోటీలను నిర్వహించి






విజేతలైన వారికి బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం జిల్లా స్పెషల్ ఆఫీసర్ హౌసింగ్ బోర్డ్ పిడి జి. సత్యనారాయణ, ఎస్ఎన్ఆర్ చైర్మన్ వడ్లపట్ల శేషగిరిరావు,గ్రామ సర్పంచ్ శ్రీమతి ఇంతేటి మధులత మరియు కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### తక్కువ మార్కులు వచ్చాయని

# ఏ విద్యార్థి అధైర్య పడవద్దు

- వివిధ సబ్జెక్టుల్లో విద్యార్థులకు బేసిక్స్ నేర్పించుటకు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ
- తక్కువమార్కులు వచ్చిన విద్యార్థులను దండిచవద్దు





**నెల్లూరు,డిసెంబర్ 7,(నవభూమి)::** రాష్ట్ర చరిత్రలో ఒకే రోజున,ఒకే సమయంలో 45094 పాఠశాలల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించటం గర్వించదగ్గ విషయమని రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.నవాబుపేటలోని బివియస్ బాలికల ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 45094 పాఠశాలల్లో 1,85,000 మంది ఉపాధ్యాయులతో 72 లక్షల మంది తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయటం చరిత్రలో లిఖించదగ్గ విషయమన్నారు.తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమిష్టి ప్రోత్సాహంతోనే విద్యార్థుల శక్తియుక్తులు ద్విగిణీకృతమవుతాయన్నారు.దిగువ తరగతిలో సాధారణ స్థాయిలో ఉండి పదవ తరగతిలో ఉత్తమ ర్యాంకు సాధించిన వాళ్లు అనేకమంది ఉన్నారన్నారు.అందుకే తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను దండించవద్దని, ఇటువంటి సమావేశాల్లో ఉపాధ్యాయులతో మాట్లాడి వారి బలహీనతలను తెలుసుకుని ప్రోత్సహించాలన్నారు.ప్రతి పిల్లవాని ఫౌండేషన్ గట్టిగా ఉండేవిధంగా వివిధ సబ్జెక్టుల్లో బేసిక్స్ నేర్పించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు యువనేత విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ కృషి



చేస్తున్నారన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని,వారికి చక్కని ఓరియంటేషన్ కార్యక్రమాలతో ఉత్తమ బోధకులుగా తీర్చిదిద్దుతామన్నారు.విద్యా భోదనలో 40 ఏళ్ల అనుభవాన్ని రాష్ట్రానికి అందిస్తానన్నారు.తను పదవ తరగతిలో మొదట తప్పానని,తదుపరి గ్రేస్ మార్కులతో పాసయ్యానన్నారు.ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతో కసితో చదివి డిగ్రీ, పీజీ లలో గోల్డ్ మెడల్ సాధించానన్నారు.తక్కువ మార్కులు వచ్చాయని ఏ విద్యార్థి అధైర్య పడవద్దన్నారు.తరచుగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించటం ద్వారా విద్యార్థుల్లో గొప్ప మార్పు వస్తుందన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను 11మంది లబ్ధిదారులకు మంత్రి నారాయణ అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖధికారి బాలాజీ రావు,ఎంఈఓ తిరుపాలు,ప్రధాన ఉపాధ్యాయురాలు విజయజ్యోతి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్



**దెందులూరు డిసెంబర్ 7 నవభూమి** విద్యార్థులు సక్రమంగా చదువుతున్నారా లేదా చెడు మార్గం వైపు వెళ్తున్నారా అనే విషయాన్ని తప్పనిసరిగా విద్యార్థుల తల్లిదండ్రులు ఇంటి వద్ద  విద్యార్థులైన తమ పిల్లలను గమనిస్తూ ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన అర్హత కలిగిన టాలెంట్ కలిగిన ఉపాధ్యాయులచే మంచి విద్యను టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందిస్తుందని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరు నాని బాబు అన్నారు. శనివారం దెందులూరు మండలం గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం  మరీదు మనోహర్. విద్య కమిటీ చైర్మన్ యు అనిత. వైస్ చైర్మన్ టి రవికుమార్. మాజీ విద్య కమిటీ చైర్మన్ పి నాగమణి. తెలుగు ఉపాధ్యాయుడు మాసగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యొక్క విద్యను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు చింతా సుబ్బారావు. టిడిపి నాయకులు మారగాని సత్యనారాయణ. తెలుగు యువత నాయకులు బొర్రా చందు. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. గోపన్నపాలెం గ్రామం మాజీ సర్పంచ్ జనసేన నాయకులు కొండేటి హనుమంతు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# తల్లితండ్రులు ఆత్మీయ సమావేశం పాఠశాల అభివృద్ధికి తీర్మానాలు

**ఉప్పలగుప్తం (నవభూమి)**కామరాజు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కామ రాజు చెరువు గట్టు నందు పాఠశాల ఎస్ ఎం సి చైర్మన్ జెనిపేల్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పిటీఎం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో భాగంగా విద్యార్థులు ప్రగతి హాజరు విషయాలు తల్లిదండ్రులకు వివరించడం జరిగింది పాఠశాల అభివృద్ధి కోసం చర్చించడం జరిగింది ఈ సమావేశాలు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ప్రవీణ్ విద్యార్థులకు బాగా చదువుకోవాలని అభివృద్ధి లోకి రావాలని సందేశం ఇచ్చారు కార్యక్రమంలో భాగంగా తల్లితండ్రులు ముగ్గుల ఫోటోలు ఆటలు ఫోటోలు నిర్వహించడం బహుమతులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు ఓలేటి రాంబాబు, ఉపాధ్యాయురాలు మాణిక్యంబ అంగనవాడి టీచర్ కోటుం బేబీ,విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు నామాడి నాగేశ్వరరావు, జనిపెల్ల నరసింహమూర్తి,రవణం మధు, చిక్కం సూర్యమోహన్, చిక్కం కాసు, గాలి దేవర సురేష్, తాళ్ల శ్రీనివాసరావు, టీనాగరాజు తదితరులు పాల్గొన్నారు





## కార్పొరేట్ కుధీటుగా ప్రభుత్వ

# బడులు మారబోతున్నాయి

- పాఠశాలకు రూ.50వేలు విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఈ వ్యవస్థల్ని మంత్రి నారాలోకేష్ పూర్తిగా మారుస్తున్నారు
- గత ఐదేళ్లలో విద్యా వ్యవస్థను నాశనం చేశారు





**అనంతపురం బ్యూరో డిసెంబర్ 07 నవభూమి** కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీసుకెళ్లే విధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అనంతపురం నగరంలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్లో ఆయన పీటీఎం సమావేశాలకు హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే దగ్గుపాటికి ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. పాఠశాల అభివృద్ధి కోసం తనవంతుగా 50వేల రూపాయలు ఆర్థిక సాయం ఎమ్మెల్యే దగ్గుపాటి అందించారు. ఆ తర్వాత తపోవనంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన భోజనం చేశారు. తపోవనంలోని జెడ్పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి పాఠశాల అభివృద్ధికి50వేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విద్యార్థులనడిగి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు చదువు బాగా చెబుతున్నారా... అలాగే మధ్యాహ్న భోజనం ఎలా ఉందన్నది ఆరా తీశారు. పిటిఎం సమావేశాల వల్ల ఎలాంటి ప్రయోజనం అని తల్లిదండ్రులనడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు ఇలాంటి సమావేశాలు జరగలేదన్నారు. ఇది మంత్రి నారా లోకేష్ చొరవ వలనే జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థ పూర్తిగా అధ్వాన్నంగా మారిందని.. ముఖ్యంగా పాఠశాల స్థాయిలోనే గంజాయికి అలవాటు పడే దారుణమైన పరిస్థితులు చూశామన్నారు. ఈ వ్యవస్థలన్నింటిలోనూ మార్పులు చేసేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారని దగ్గుపాటి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎక్కువగా దిగువ మధ్య తరగతి, పేదవారే ఉంటారని... వారు పని ఒత్తిడి వలన పిల్లలకు సరిగా సమయం కేటాయించలేకపోతుంటారని.. అయితే ఇలాంటి సమావేశాలు జరిగినప్పుడు కచ్చితంగా హాజరు కావాలన్నారు. మీ పిల్లలు ఎలా చదువుతున్నారన్నది ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పిల్లల చదువు గురించి తల్లిదండ్రులకు తెలియజేయవలసిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా ఇక నుంచి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సమావేశాలు నిర్వహించి ప్రతి క్లాస్ టీచర్ తరగతి గదిలో.. ప్రతి విద్యార్థికి సంబంధించిన అంశాలను తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. చదువులో వెనుకబడిన లేదా విద్యార్థుల ప్రవర్తన సరిగా లేకపోయినా అది తల్లిదండ్రులను దృష్టికి తీసుకురావాలన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఇప్పుడు విద్యార్థులకు హెూలీ స్టిక్ కారులు కూడా ఇస్తున్నారని.. దీనివలన విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి చదువు ఎలా ఉందన్న సమగ్ర వివరాలు ఇందులో ఉంటాయన్నారు. మంత్రి నారా లోకేష్ ఎన్నో విభిన్నమైన కార్యక్రమాలతో విద్యా వ్యవస్థను మరో మెట్టు ఎక్కిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. భవిష్యత్తులో పూర్వ విద్యార్థుల సమావేశాలు కూడా నిర్వహించి పాఠశాల అభివృద్ధికి దోహదపడే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో ఈబి దేవి, ఆర్డిఓ కేశవ నాయుడు, ఎమ్మార్వో హరికుమార్, ఎంఈఓ వెంకటస్వామి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి.ఎల్.ఎన్ మూర్తి, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# పీవీకేకే ఐటీలో ప్రాంగణ నియామకాలు మంది ఎంపిక

**అనంతపురం డిసెంబర్ 07 నవభూమి** నగరంలోని రుద్రం పేట సమీపం లో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల, అనంతపురం లో నేడు "శ్నైడర్ ఎలక్ట్రిక్" అనే సంస్థ ఆధ్వర్యం లో ప్రాంగణ నియామకాలు నిర్వహించబడినవి. అందులో 40 మంది పీవీకేకే ఐటీ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్ బాబు మాట్లాడుతూ " పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అనంతపురం మంచి విద్య, నైపుణ్యాలతో విద్యార్థుల భవిష్యత్‌ను మెరుగుపరచడంలో ముందంజలో ఉందని, నేడు శ్నైడర్ ఎలక్ట్రిక్ అనే సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్-కాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ లో, వ్రాత పరీక్ష, ముఖ ముఖీ ఇంటర్వ్యూ ద్వారా 40 మంది ఈ ఈ ఈ, ఈ సి ఈ , మెకానికల్ విభాగ విద్యార్థులు ఎంపికయ్యారని, వారికి వార్షిక వేతనం 2.6 లక్షలు ఉంటుందని, శిక్షణ అనంతరం హైదరాబాదు , బెంగళూరు లోని సంస్థ విభాగాలలో గ్రాడ్యుయేట్ ట్రైనీ గా నియమిస్తారని తెలిపారు." కళాశాల చైర్మన్ డా. పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, డీన్ ఆఫ్ ప్లేస్మెంట్స్ డా.భాను కిరణ్, ట్రైనింగ్ , ప్లేస్‌మెంట్ ఆఫీసర్ జి. ప్రశాంత్ కుమార్ తదితరులు అభినందనలు తెలియజేసారు.



# సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందజేయాలి

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్





**నెల్లూరు,డిసెంబర్ 7,(నవభూమి)::** సాయుధ దళాల పతాక దినోత్సవ నిధికి ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కోరారు.సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకొని మొదటి విరాళమును కలెక్టర్ శనివారం హుండీలో వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ సిసి క్యాడెట్లు పతాక దినోత్సవం స్టిక్కర్ ను కలెక్టర్ షర్టుకు అలంకరించారు.కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్ సిసి క్యాడెట్లుతో ముచ్చటించారు.అనంతరం కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం 1949లో ప్రారంభించబడిందని,అలాగే ఫ్లాగ్ పండు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎక్స్ సర్వీస్ మెన్,క్షతగాత్రులైన సోల్జర్స్ కోసం ఈ ఫండ్ వాడటం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. గత ఏడాది జిల్లాలో ఎక్కువ మొత్తంలో ఫ్లాగ్ ఫండ్ సమకూరిందని,అలాగే ఈ సంవత్సరం కూడా అదే రీతిలో ప్రతి ఒక్కరూ అందజేయాలన్నారు.గత ఏడాది విద్యాసంస్థలు,మెప్మా డిఆర్డిఎల్ లోని స్వయం శక్తి సంఘాల మహిళలు పెద్ద మొత్తంలో అందించారని,అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా సేకరించాలన్నారు.అంతకు ముందు మాజీ సైనికులు,అధికారులు ఎన్ సిసి క్యాడేట్లు నగరంలో ర్యాలీ నిర్వహించి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు.ఈ కార్యక్రమంలో సైనిక సంక్షేమ అధికారి పద్మజ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి తల్లిదండ్రులు ఆత్మీయ కలయిక

**అమలాపురం రూరల్ (నవభూమి)** శనివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల సాకుర్రు నందు ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా దాతలు వేదులు విశ్వనాథం కుటుంబ సభ్యులు, నక్క సోమేశ్వర రావు దంపతులు కొలిశెట్టి కుమార్ గారు,గ్రామ పెద్దలు సుమారు?75,000/-లతో ఏర్పాటుచేసిన ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుత్తుల చిరంజీవిరావు,అమలాపురం మండల పరిషత్ ఉపాధ్యక్షులు పొలమూరి బాలకృష్ణ,గ్రామ పెద్దలు ముత్తాబత్తుల వెంకటరమణ, చొల్లంగి సోమిశెట్టి, ముత్తా బత్తుల సత్యనారాయణ,అజ్జరపు శేషు,ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల బాబురావు, ఉపాధ్యాయులు కుడుపూడి విజయలక్ష్మి, జల్లి భాస్కరరావు, వెంపరాల సూర్యనారాయణ, పోతంశెట్టి దొరబాబు, సరిదే సత్య పల్లంరాజు, టేకుమూడీ వెంకటరమణ, ఉప్పే సత్యనారాయణ మూర్తి,మటపర్తి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. దాతలకు విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.



## విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం

# బాటలు వేద్దాం

- మన పిల్లల్ని మంచి మార్గంలో నడిపిద్దాం
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంతపురం డిసెంబర్ 07 నవభూమి** విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం బాటలు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు .పుట్టపర్తి నియోజకవర్గంలోని కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వ హైస్కూల్లో పిల్లల తల్లిదండ్రుల తో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు.ముందుగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఉపాధ్యాయులుతో పాటు స్కూల్ కమిటీ సభ్యులు ఘన స్వాగతంపలికారు .విద్యార్థులు ఎమ్మెల్యే పై పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మన పిల్లల్ని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత పిల్లల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపై ఉందన్నారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం విపరీతంగా పెరగడం వల్ల మానవతా విలువలు బాగా లోపిస్తున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మొబైల్ ను విపరీతంగా వాడకం వల్ల మనిషికి మంచి కంటే చెడు ఎక్కువగాజరుగుతోందన్నారు. దీనివల్ల ప్రతి మనిషికి అత్యంత ప్రమాదకంగా మారిందన్నారు. మన పిల్లలు సక్రమమైన మార్గంలో నడవాలంటే తల్లిదండ్రులు తమ బాధ్యతలు గుర్తించి కుటుంబం మధ్య ఎక్కువ సమయం గడిపే విధంగా చూడాలన్నారు. తల్లిదండ్రులు పని ఒత్తిడిలో ఉండి తమ పిల్లల పట్ల శ్రద్ధ పెట్టకుండా వదిలేస్తే పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టేసిన వారమవుతామన్నారు. పిల్లలతో తల్లిదండ్రులు స్నేహపూరిత వాతావరణం లో గడిపే విధంగా చూసుకోవాలన్నారు. నూతన టెక్నాలజీ వల్ల పిల్లలు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మధ్య దగ్గర సంబంధాలు బాగా తగ్గిపోతున్నాయని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మానవతా విలువలను పెంపొందించడానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఈరోజు పిల్లల తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశాన్ని ఉపాధ్యాయులతో కలిసి ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. అందుకు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ,మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి విద్యార్థికి నేడు విద్య ఎంతో అవసరం అన్నారు ..విద్య ఉంటేనే విజ్ఞానం ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం ఈరోజు విద్యార్థుల సంక్షేమం కోసం ఎన్నో సౌకర్యాలను కల్పించేందుకు కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ





విద్యార్థులకు రోజు మధ్యాహ్నం మంచి పౌష్టికఆహారాన్ని అందిస్తోందన్నారు. అంతే కాకుండా నాణ్యమైన విద్యార్థులకు నూతన దుస్తులు, కాళ్లకు ధరించే బూట్లు,చదువుకునేందుకు బ్యాగు పుస్తకాలు వారు ఆరోగ్యంగా ఉండడానికి పౌష్టికాహారాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ చేస్తున్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాలను ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పనిసరిగా గుర్తుపెట్టుకుని మనస్ఫూర్తిగా ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. కొత్తచెరువు పాఠశాలలో ప్రగతి సాధించడం విద్యార్థులకు ప్రోగ్రెస్ రిపోర్టు కార్డులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. విద్య వల్ల జరిగే మంచి , సెల్ వాడకం వల్ల జరిగే నష్టం పై విద్యార్థులచే నిర్వహించిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వాణిబాయి సర్పంచ్ రాధమ్మ స్కూల్ కమిటీ చైర్మన్ భాస్కర్ ఐఎఫ్ఎస్సి మోహన్ రెడ్డి అసిస్టెంట్ డైరెక్టర్ లాజరు మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్ పూర్వ విద్యార్థి రిటైర్డ్ హెచ్ఎం రంగన్న ఎంఈఓ జై చంద్ర కూటమి పార్టీ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు కన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాళ్లు ,తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి మార్కులు తెచ్చుకోవాలి

- విద్యార్థులు,ఉపాధ్యాయుల్లో పోటీ తత్వం అలవడాలి:ఎమ్మెల్యే బండారు



**మాడుగుల డిసెంబర్ 7 నవభూమి** మాడుగుల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం తల్లితండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్య నారాయణ మూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు బాగా చదువుకొని మంచి మార్కులు సాధించాలని అన్నారు.నూతన విద్యా విధానం ద్వారా రానున్న రోజుల్లో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని చెప్పారు. ఉపాద్యాయులు విద్యార్ధుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్దులు ఈ సబ్జెక్టు లో పరీక్ష తప్పితే దానికి ఉపాద్యాయులు జవాబు దారిగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ కొంకి అప్పారావు , ఎమ్.ఈ.ఓ దేవుడమ్మ ,






ఉపాద్యాయులు , విద్యార్ధుల తల్లిదండ్రులు , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

## గునుపాటి సుబ్బరామిరెడ్డి,రుక్మిణమ్మ









**నెల్లూరు,డిసెంబర్ 7,(నవభూమి):**:రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాన్ని ఇందుకూరుపేట మండల కేంద్రంలో ఉన్న శ్రీ గునుపాటి సుబ్బరామిరెడ్డి, రుక్మిణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని.. శ్రీ గునుపాటి సుబ్బరామిరెడ్డి,రుక్మిణమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి మల్లికార్జున, స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్ మల్లికార్జున,వైస్ చైర్మన్ పి మమత,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు,పలు ఆటల పోటీలు నిర్వహించి.. ఈ ఆటలలో గెలుపు పొందిన తల్లిదండ్రులకు బహుమతులను అందజేశారు.విద్యార్థిని,విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్ మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను ఘనంగా నిర్వహించామన్నారు. విద్యార్థిని,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి ఉపాధ్యాయులతో కలిసే విధంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ స్కూల్ అభివృద్ధి గురించి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తను తీసుకుని వెళ్లానని.. సానుకూలంగా స్పందించి.. స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని.. ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఈ స్కూల్లో చదువుకొని స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు,దాతలు ముందుకొచ్చి.. స్కూల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్లో పాల్గొని.. విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు,

### విద్యార్థుల విద్యా పురోభివృద్ధి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల

# సమన్వయంతోనే సాధ్యం

## జెడ్పి ఉన్నతపాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న జిల్లాకలెక్టర్ ఆనంద్






**నెల్లూరు,డిసెంబర్ 7,(నవభూమి):**:పాఠశాలల అభివృద్ధి,విద్యార్థుల విద్యాపురోభివృద్ధి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమన్వయంతోనే సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ తెలిపారు.నెల్లూరు దర్గామిట్టలోని డిసిఆర్ జెడ్పి ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంనకు జిల్లా కలెక్టర్ ఆనంద్ హాజరయ్యారు.తొలుత జిల్లా విద్యాశాఖధికారి బాలాజీ రావు తో కలసి తల్లిదండ్రులతో సమావేశమైన తరగతి గదిలోకి వెళ్లి పరిశీలించారు.ఉపాధ్యాయుల ద్వారా కార్యక్రమం జరుగుతున్న తీరుతున్నలను విచారించారు. అలాగే స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్ పర్సన్ భార్గవి తో పాఠశాల అవసరాల గురించి చర్చించారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 2604 పాఠశాలల్లో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యానన్నారు. పాఠశాలల అభివృద్ధికి,విద్యార్థుల విద్యా పురోభివృద్ధికి తల్లిదండ్రుల పర్యవేక్షణ అత్యవసరమన్నారు.తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమన్వయం,సమిష్టి కృషితోనే పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని,వారి మధ్య అనుబంధం కోసమే ఇటువంటి సమావేశాల ముఖ్య ఉద్దేశమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి అవగాహన కలగాలని ఉద్దేశంతో ఒకేరోజు,ఒకే సమయంలో తల్లిదండ్రుల విద్యార్థుల ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థిని గమనించటం సాధ్యం కాదని తల్లిదండ్రులు ప్రతిరోజు కొద్దిసేపైనా వారి పిల్లలతో కలసి కూర్చుని వారి చదువులు గురించి, పాఠశాల పరిస్థితుల గురించి చర్చించాలన్నారు.తదుపరి ఇటువంటి పేరెంట్స్ మీటింగ్స్ లలో ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థుల వెనుకబాటు తనం గురించి ఉపాధ్యాయులతో చర్చిస్తే ఆయా విద్యార్థుల్లో పెను మార్పు కనిపిస్తుందన్నారు.ఒకే రోజులో ఒకేసారి మార్పు సాధ్యం కాదని,నిదానంగా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థలో నూతన మార్పులకు శ్రీకారం చుట్టిందని,త్వరలో పాఠశాలలకు స్టార్ రేటింగ్స్ ఇచ్చే విధానాన్ని తీసుకువస్తుందన్నారు. తల్లిదండ్రుల మద్దతుతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు.డీఈవో బాలాజీ రావు మాట్లాడుతూ సమాజ భాగస్వామ్యం పాఠశాలల అభివృద్ధికి ఆవశ్యకమన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ అర్హతలు,అనుభవం గల ఉపాధ్యాయులు ఉంటారన్నారు.తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వ్యామోహం వీడాలని ప్రభుత్వ పాఠశాలలను ఆదరిస్తేనే పేద ప్రజలకు విద్య చేరుతుందన్నారు.ఎంఈఓ మురలీధర్ సైబర్ మోసాల గురించి పిల్లలకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి,పూర్వ విద్యార్థులు,స్థానిక కార్పొరేటర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పిల్లల భవిష్యత్ కోసం ముందడుగు వేద్దాం

- పిల్లల తల్లిదండ్రులు సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**అనంత పురం సిటీ డిసెంబర్ 07 నవభూమి** పిల్లల భవిష్యత్తు కోసం మనమంతా ఒక అడుగు ముందడుగు వేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఓడి చెరువు మండలం కొండకమార్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని పిల్లల భవిష్యత్తు కోసం ఒక మంచి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని చేపట్టిందని గుర్తు చేశారు. విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో విద్యను అభ్యసించి సక్రమమైన మార్గంలో తమ జీవిత భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొబైల్ వాడకం వల్ల మన జీవితాలను పాడు చేసుకోవద్దని ,విద్యతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అదే మొబైల్ తో గూగుల్ యాప్ ద్వారా లేదా వికీపీడియా ద్వారా విద్యతో పాటు తనకి ఇష్టమైన కళారంగాలను ఎంచుకొని అందులో నూతన టెక్నాలజీ ని అలవర్చుకోవాలని తెలిపారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యక్ష శ్రద్ధ వహించి వారితో ఎక్కువసేపు గడిపే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అనంతరం ఈ ఆత్మీయ సమావేశంలో నిర్వహించిన పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే పోస్టర్ ను ఓ డి చెరువు మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఎంఈఓ సురేష్ రమణ స్కూల్ కమిటీ చైర్మన్ రవి మండల టిడిపి కన్వీనర్ జయచంద్ర టిడిపి సీనియర్ నాయకులు జాకీర్ రాజారెడ్డి అంజనప్ప ఇర్షాద్ షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.





## కృష్ణవరం పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం విజయవంతం






**అల్లూరి జిల్లా-నవభూమి న్యూస్:** అల్లూరి జిల్లా ఎటపాక మండలం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కృష్ణవరం లో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం విజయవంతంగా జరిగిందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు వి. హేమలత పేర్కొన్నారు.అలాగే ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ దానే. రాజు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి ఉపాధ్యాయుల పై ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక దశ లోనే అన్ని సామర్థ్యాలు అవగాహన చేసుకొంటే పై తరగతి లో విద్యార్థులు బడి మానడానికి తక్కువ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా కృష్ణవరం పాఠశాల లో నిర్వహించడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులకు తరగతులు వారిగా రంగోలి ముగ్గులు పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి సమగ్ర ప్రగతి నివేదికలు తల్లిదండ్రులతో చర్చించడం జరిగిందని, విద్యా పనితీరు, పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, చెపట్టవలసిన కార్యాచరణ, ప్రతిపాదనలతో కూడిన ప్రగతి నివేదికలపై చర్చా జరిగిందని తెలిపారు. అనంతరం ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, కృష్ణవరం పాఠశాల విద్యార్థుల పేరెంట్స్ రామలక్ష్మి, సమ్మక్క, నాగమణి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## మందేశ్వర స్వామి ఆదాయం రూ.1,21,136లు

**కొత్తపేట, నవభూమి:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి మందేశ్వర స్వామి దేవస్థానం శనివారం రూ. 1,12,136 /- ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధర రావు తెలిపారు. తైలాభిషేకములు ద్వారా రూ. 88,760/- లు,అన్న ప్రసాదం విరాళాలుగా రూ. 23,376/- లు మొత్తం వెరసి రూ. 1,12,136 /- ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు.




### విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తల్లిదండ్రులు టీచర్ల

# భాగస్వామ్యం తప్పనిసరి

**అమలాపురం డిసెంబర్ 7 (.నవభూమి ప్రతినిధి)** విద్యావ్యవస్థ బలోపేతం అయ్యి విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఆదర్శం ఉండాలంటే తల్లిదండ్రులు టీచర్ల సమాజ భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక పేరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్ ఆత్మీయ సమావేశ%శీ% పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ బి. కృష్ణారావులు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమావేశాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు విద్యార్థులు తల్లిదండ్రుల మధ్య పరిచయాలు పెరిగి విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు మార్గం సుగమం అవుతుందన్నారు. ఏకకాలంలో తల్లిదండ్రులు టీచర్లు ఆత్మీయ సమావేశాలు విద్యా వ్యవస్థ బలోపేతానికి చక్కటి వేదికగా నిలిచాయనడంలో అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను గౌరవించడ%శీ% వంటి సాంప్రదాయాలను విద్యార్థులు అలవర్చుకొని నేటి పోటీ ప్రపంచంలో ముందంజలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కూడా ప్రతి నెల పాఠశాలను సందర్శించి తమ పిల్లవాడు విద్యా బోధన, క్రీడలు సాంస్కృతిక అంశాలలో ఉత్సాహంగా పాల్గొంటున్నది లేనిది టీచర్ల ద్వారా ఆరా తీసి కౌన్సిలింగ్ ఇప్పిస్తూ సక్రమ మార్గంలో నడిచేలా మార్గ నిర్దేశం చేయాలన్నారు. రోజులో సగభాగం విద్యార్థులు ఉపాధ్యాయుల వద్ద ఉంటారని ఉపాధ్యాయుల వారి యొక్క మానసిక స్థితిగతులు బోధనా స్థాయిలను అంచనా వేసి వారికి తగిన రీతిలో విద్యాబోధన చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి తగు చర్యలు పేరెంట్స్ టీచర్స్ సమన్వయంతో చేపట్టాలన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువు చెప్పే ఉపాధ్యాయులను విద్యార్థులు గౌరవించినప్పుడే చదువుతున్న విద్యకు సరైన అర్థం, పరమార్థం లభిస్తుందని అన్నారు. తమ చిన్నారుల పరివర్తన పట్ల తల్లిదండ్రులు నిఘా ఉంచి ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. చదువే చిన్నారులకు ఏకైక లక్ష్యం కావాలని, ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల బోధన పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏకాగ్రతతో చదివిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు మాట్లాడుతూ సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వలన కలిగే నష్టాలు, మహిళా భద్రత, రోడ్డు భద్రత, ఇంటి భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్య ప్రమాణాల స్థాయి మెరుగుపరిచి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవాలని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చర్చలకు ఈ మెగా పేరెంట్స్-టీచర్ సమావేశం సరైన వేదిక అన్నారు. మాదకద్రవ్యాల మత్తు అలవాటుకు బానిసలుగా మారవద్దని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు, యువతను సన్మార్గంలో నడిపి, వారిలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పర్చి, ఉన్నత లక్ష్యాలను సాధింప జేసేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమిష్టిగా పాటుపడాలన్నారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోధం పై యువతలో చైతన్యం తీసుకుని వచ్చేందుకు ప్రతిజ్ఞ చేయించారు. నేడు సమాజం ఎదుర్కొంటున్న సమస్యల్లో యువత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడమన్నది ప్రధాన సమస్యగా మారిందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం యువతపై ఏవిధంగా చెడు ప్రభావాన్ని చూపిస్తున్నది వారి జీవితాలను, కుటుంబాలను ఏవిధంగా అస్తవ్యస్తం చేస్తున్నదన్న విషయాలు సులువుగా అర్థమయ్యే విధంగా పోస్టర్లు, పాంప్లెట్లు, బ్యానర్లు సంబంధిత స్కూల్ మరియు కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీమ్ భాషా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఆ దిశగా ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. మత్తు పదార్థాలు వలన యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏవిధంగా చేస్తుందో స్పష్టంగా అవగాహన కల్పించారు. యువత ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే ఏమీ కాదన్న భ్రమలో ఉంటారని, కాని డ్రగ్స్ ఒకసారి వినియోగించిన తరువాత మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టదన్నారు. తోటి స్నేహితులు ప్రోద్భలంతోనో, డ్రగ్స్ తీసుకొంటే ఏవిధమైన ఆనందాన్ని పొందవచ్చునో తెలుసు కోవాలన్న ఆసక్తి, స్నేహితులు హేళన చేస్తారనో, చులకనగా చూస్తారన్న భావనతోను వారి ఒత్తిడికి తలొగ్గి, మాదక ద్రవ్యాలను సేవించడం, వాటికి అలవాటు వడి, చివరకు బానిసలుగా మారుతారన్న వాస్తవాన్ని యువత తప్పనిసరిగా గుర్తించి సన్మార్గంలో నడవాలన్నారు. అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించారు. పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, గ్రామ పెద్ద త్రినాధ రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.








# దుబచర్లలో ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి

**దెందులూరు. డిసెంబర్ 7 నవభూమి** కుటుంబ సభ్యులందరూ ఎలాంటి నాగ దోషాలు లేకుండా సుఖసంతోషాలతో మంచి ఆరోగ్యంగా ఉండేలా చూడు సామని నాగేంద్ర స్వామికి సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా పలువురు భక్తులు పొలాలు చెరువుగట్ల వద్ద ఉన్న పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుబచర్ల గ్రామానికి చెందిన భక్తులు జొన్న చిరంజీవి. పండు దంపతులు. జొన్న బబ్లు .బన్ను. వేమన వెన్నెల తో పాటు పలువురు భక్తులు నాగేంద్ర స్వామీ పుట్ట వద్ద పాలు పోసి నైవేద్య సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పలు గ్రామాల్లో పుట్టల వద్ద పాములకు పాలు పోశారు





## అంగరంగ వైభవంగా ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు





**యర్రగొండపాలెం** యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి తనయుడు, యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి , టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా జన్మదిన వేడుకలలో పాల్గొని ఎరిక్షన్ బాబు గారికి శుభాకాంక్షలు తెలిపారు.

### గత ప్రభుత్వ అస్థవ్యస్థ విధానాల వలన నిర్వీర్యం అయిన

# విద్యారంగాన్ని గాడిలో పెడుతున్న లోకేష్

- తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల మెగా సమావేశాలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి శ్రీకారం
- టిడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి







**కోవూరు,డిసెంబర్ 7,(నవభూమి)::**గత వైసిపి ప్రభుత్వం తీసుకొన్న అస్తవ్యస్త విధానాల వలన రాష్ట్రంలో విద్యా రంగం నిర్వీర్యం అయిపోయిందని విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మండిపడ్డారు.కోవూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమావేశాల్లో ముఖ్యఅతిథిగా కోవూరు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డితో పాటు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత,నారా లోకేష్ విద్యా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత రాష్ట్రంలో గాడి తప్పిన విద్యా రంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ కొరకు మెగా డిఎస్ సి ప్రకటించారని తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించటం కొరకు,ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి,వారి సూచనలు కూడా తీసుకోవడం జరిగిందన్నారు.పాఠశాల అభివృద్ధి కొరకు తీసుకోవాల్సిన చర్యల గురించి చరించేందుకై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.కోవూరు బాలికల ఉన్నత పాఠశాలలో దాదాపు గా 900 మంది బాలికలు చదువుతున్నారని,జిల్లాలోనే అత్యధిక మంది బాలికలు చదువుతున్న పాఠశాల ఇదే అని,ఇక్కడ చదువుతున్న విద్యార్థినీలు చదువులోనే కాకుండా,క్రీడలు ఇతర రంగాలలో కూడా రాణించి ఈ పాఠశాలకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు.వారికి అభినందనలు తెలియచేయడమే కాకుండా వారిని అన్ని విధాలుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ పాఠశాల అభివృధి కొరకు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని,తమ సొంత నిధులతో ఈ పాఠశాలలో ఇన్వర్టరులు, ప్యాన్లు ఏర్పాటు చేశారని తెలియజేశారు.జిల్లా పరిషత్ నిధులు నుండి ఈ పాఠశాల లో ప్రహరీ నిర్మాణం కొరకు,రూ 10 లక్షలు,టాయిలెట్స్ నిర్మాణం కొరకు రూ.5 లక్షలు మంజూరు చేయించి నందుకు ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం-భూమి పూజ



**పెద్దపంజాణి సావ భూమి డిసెంబర్ 7** పెద్దపంజాణి మండలంలో పలమనేరు నియోజకవర్గం శాసనసభ్యులు అమరనాథరెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం మరియు భూమి పూజ కార్యక్రమాలు శనివారం జరిగాయి. ఆ మేరకు పెద్దపంజాణి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్నపిల్లల సంరక్షణ కొరకు వినియోగించే లినియోనేటల్ రేడియంట్ వార్మర్ విత్ ఫోటో థెరపీ మిషన్‌లి ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ మిషన్ యొక్క పనితీరును డాక్టర్ టి. మురళి ఎమ్మెల్యేకు వివరించారు. పుట్టిన శిశు వులను సంరక్షించేందుకు ఈ మిషన్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు.తల్లి ప్రసవించిన తర్వాత శిశువును ఆరోగ్యవంతంగా సంరక్షించడానికి ఇంక్ బేటర్ అవసరమని మండల పత్రిక విలేకరుల దృష్టికి స్థానిక



వైద్యాధికారి టీ.మురళి తీసుకురాగా స్పందించిన మండల విలేకరులు యువ నాయకులు సునీల్ రెడ్డి కి విషయం తెలియజేస్తే ప్రాథమిక వైద్యశాలకు అవసరమైన నియోనేటల్ రేడియంట్ వార్మర్ విత్ ఫోటో థెరపీ మిషన్ ను వితరణ చేసేందుకు చొరవ చూపడం జరిగింది. ఇటువంటి మంచి కార్యక్రమానికి చేయూతని అందించిన మండల విలేకరులను దాత సునీల్ రెడ్డిని ఎమ్మెల్యే ఆమరనాథరెడ్డి అభినందించారు. మిషన్ నో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విరాళంగా అందించిన గుండ్లపల్లి గ్రామానికి చెందిన సునీల్ రెడ్డిని శాసనసభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఇక అదే విధంగా మండలంలోని రాయలపేట రోడ్డు నుంచి బాలేపల్లి వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు పెద్దపంజాణి మండల పరిధిలో గల గ్రామాలకు పూర్తిగా రోడ్లను వేయిస్తున్నందుకు పలు గ్రామాల ప్రజలు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమాలలోఎంపీపీ రెడ్డప్ప, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, టిడిపి నాయకులు ఆనంద, మురహరి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రోజా కృష్ణారెడ్డి, శ్రీరాములు, నాగరాజులతో పాటు పలు శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.





## నేడు గోపన్నపాలెంలో సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ ప్రారంభం






**దెందులూరు. డిసెంబర్ 7 నవభూమి** గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం .విద్యావ్యాప్తికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుని అత్యాధునిక విధానంతో పాఠశాలలను నిర్మించి కృషి చేస్తున్నామని దీనిలో భాగంగా మండలంలోని గోపన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ ను ఈనెల ఎనిమిదో తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ప్రారంభిస్తున్నామని సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసఫ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రదర్ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడా లేని విధంగా ఐ. సి. ఎస్ .ఈ సిలబస్ తో నర్సరీ నుండి మూడో తరగతి వరకు అత్యంత ఆధునిక. ఆకర్షణీయమైన నూతన భవనాలను ఏర్పాటు చేసి పాఠశాలతో పాటు మంచి టాలెంట్ అత్యంత ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులతో సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూలు నిర్వహిస్తున్నామని ఈ స్కూల్ ప్రారంభోత్సవానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ సంస్థల ప్రొవెన్షియల్ బ్రదర్ అలెగ్జాండర్. వైస్ ప్రొవెన్షియల్ బ్రదర్ టైటాస్. కౌన్సిల్స్ మర్యాదాసు జోసఫ్ పిటి. పౌల్ డీజోజా లు పాల్గొని ప్రారంభోత్సవం చేస్తారని గోపన్నపాలెం గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజ లు సద్వినియోగం చేసుకుని విద్య వ్యాప్తికి కృషి చేయాలని బ్రదర్ జోసఫ్ కుమార్ తెలిపారు

## అంగన్వాడి ఫ్రీ ప్రైమరీ స్కూలును సందర్శించిన కలెక్టర్ కె.వెట్రి సెల్వి

**దెందులూరు, డిసెంబర్ 7 నవభూమి** దెందులూరు లో నిర్వహిస్తున్న అంగన్వాడీ ఫ్రీ ప్రైమరీ స్కూలును శనివారం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సందర్శించారు. ఆ సమయంలో ఆటపాటలతో అందిస్తున్న విద్యకు సంబంధించిన అంశాలను,ఈ రోజు నేర్పించాల్సిన పాఠాలను అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. పిల్లలందరూ చాలా యాక్టివ్ గా ఉన్నారని, వారికి మధ్యాహ్నం అందించే అనుబంధ పోషకాహారాన్ని అందరూ రుచికరంగా తినే విధంగా చూడాలని తెలియచేశారు.కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబారిష్ ,డిఇవో వెంకటలక్ష్మమ్మ, తహసిల్దార్ సుమతి ,సిడిపివో విజయలక్ష్మి, డిసిపిఓ సూర్యచక్ర వేణి,సూపర్వైజర్ చిట్టెమ్మ, అంగన్వాడీ టీచర్ హైమావతి,రులు ఉన్నారు.





### పండుగ వాతావరణంలో ఉత్సాహపూరితంగా ప్రారంభమైన మెగా

# పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశం

- ప్రభుత్వ బాలసదన్ చిన్నారులకు అమ్మగా ఉండి, కార్యక్రమానికి పిల్లలను తీసుకువెళ్ళిన కలెక్టర్
- తల్లిదండ్రుల నుండి విద్యావిధానంపై సలహాలు, సూచనలు స్వీకరణ
- దెందులూరు జెడ్పి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా కలెక్టర్
- ప్రతీ బెంచి దగ్గరకి వెళ్ళి విద్యార్థినులను ఆప్యాయంగా పేర్లు అడిగి తెలుసుకున్న కలెక్టర్ కె. వెట్రిసెల్వి









**దెందులూరు, డిసెంబర్ 7 నవభూమి** చదువులో పోటీ పడడంతో పాటు ఆటలపై కూడా ఆసక్తి చూపాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు.దెందులూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక బాల సదన్ లో పిల్లలకు పేరెంట్ గా ఉన్న జిల్లా కలెక్టర్ ఎంతో అప్యాయతతో ఆ పిల్లలను దగ్గర ఉండి పాఠశాలకు తీసుకుని వచ్చారు. అనంతరం పాఠశాలలోని ప్రతీ తరగతి గదులను సందర్శించి ప్రతీ బెంచ్ దగ్గరకు వెళ్ళి ఎంతో ఆప్యాయతతో విద్యార్థినులతో కరచాలనం చేస్తూ, వారి పేర్లు అడిగి తెలుసుకున్నారు. దానితో పాటు వారి చదువు పట్ల ఆరా తీశారు. కలెక్టర్ దత్తత తీసుకున్న పిల్లలకు అందచేసిన సమగ్ర విద్యాప్రగతి పత్రాల హోలిస్టిక్ కార్డులు) ను పరిశీలించి వారి విద్యాప్రగతి తీరును పరిశీలించారు. ఇంకా మెరుగైన ఫలితాలు సాధించే దిశగా కష్టపడాలని సూచించారు. సంబంధిత కార్డులపై కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్సు సబ్జెక్టులో పిల్లలకు మరింత మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు చదువులో పోటీపడి మంచి ప్రగతి సాధించాలని అదే సమయంలో ఆటలపై కూడా అసక్తి చూపాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ తనలాగా పిల్లలందరూ ఎదగాలని ఆకాంక్షించారు. 9వ తరగతి చదువుతున్న బాలసదన్ కు చెందిన ఆర్. భూలక్ష్మి హోలిస్టిక్ కార్డును పరిశీలించి విద్యపై పూర్తి ధ్యాస పెట్టి ఒక్కొక్క స్థానాన్ని ఎగబాకాలని సూచించారు.పిల్లలతో మమేకమైన కలెక్టర్ పాఠశాలలో పిల్లలతో కలెక్టర్ మమేకమై వారు ప్రదర్శించిన ఆట పాటలను చూసి మురిసిపోయారు. వారిని ప్రోత్సహిస్తూ ఇదే స్ఫూర్తితో ముందు ముందు కూడా అన్ని కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారి చదువును పర్యవేక్షించాలని సూచించారు.పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. విద్యావిధానం పై తల్లిదండ్రులు తగు సలహాలు, సూచనలు నిర్భయంగా తెలియచేయవచ్చని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం,కార్యసాధన, దూరదృష్టిని అలవాటు చేయడమే ధ్యేయంగా జిల్లాలోని 1788 పాఠశాలల్లో ఈ రోజు మెగా పేరెంట్స్,టీచర్స్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ప్రతీ ఒక్కరికి ఒక మధుర స్మృతిగా మిగలాలన్నారు.జిల్లా కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, డిఇవో వెంకట లక్ష్మమ్మ, డిసిపిఐ సూర్య చక్రవేణి, సి డి పి వో విజయలక్ష్మి,పాఠశాల హెచ్.ఎమ్. పి. శ్రీదేవి పలువురు విద్యార్థినుల తల్లిదండ్రులు, పలువురు ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

### కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాని

# కలసిన ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం డిసెంబర్ 07 నవభూమి** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి విపత్తు నిర్వహణ మెనేజ్మెంట్ గురించి,రాష్ట్రంలో జరిగిన విపత్తుల సమయంలో చేపట్టిన సహాయక చర్యలు, నష్టపరిహారం గురించి బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ తో కలిసి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చర్చించారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా కరువు జిల్లా అని ఈ జిల్లాను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ అంబిక కేంద్రమంత్రి అమిత్ షా ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఎంపీలు పాల్గొన్నారు.



# సమర్ధవంతంగా ముఖ్యమంత్రి బందోబస్తు విధులు

### జిల్లా ఎస్పీని అభినందించిన గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

### పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల – నవభూమి :** సమర్ధవంతంగా బందోబస్తు విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారాచంద్రబాబు నాయుడు బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి విచ్చేసినారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ ప్రణాళిక బద్దంగా తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలను తీసుకున్న జిల్లా ఎస్పీని ఐజి అబినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తము పటిష్టమైన ముందస్తు ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నామన్నారు. ప్రణాళిక బద్దంగా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహించడం వల్ల ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముఖ్యమంత్రి జిల్లా పర్యటన పటిష్ట భద్రత నడుమ ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందన్నారు. హెలిప్యాడ్ వద్ద, కాన్వాయ్ వెళ్ళు మార్గంలో, ట్రాఫిక్ పాయింట్ లలో, సభ నిర్వహించే ప్రదేశంలో, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీసులు సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ నిబద్ధతతో విధులు నిర్వహించారన్నారు. జారీ చేసిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించి ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంత వాతావరణంలో విజయంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## జిల్లాఎస్పీని కలిసిన నూతన ఏఆర్ డిఎస్పీ



**బాపట్ల – నవ భూమి :** ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి బాపట్ల జిల్లాకు బదిలీ పై వచ్చిన ఏ.ఆర్ డిఎస్పీ పి.విజయ సారధి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడిని స్థానిక ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాము అందజేశారు. ఏ.ఆర్ డిఎస్పీ గతంలో నిర్వహించిన విధులు, సర్వీస్ వివరాలను గురించి ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

### తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల

# ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే అమర్

- ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలి
- మంచి విద్యా వ్యవస్థతోనే మంచి సమాజం సాధ్యం
- విద్యాభివృద్ధిలో సమాజం కీలకభాగస్వామి కావాలి
- వంద హాజరు.. వంద ఉత్తర్ణతే లక్ష్యం కావాలి











**పెద్దపంజాణి నవభూమి డిసెంబర్ 7** పెద్దపంజాణి మండలం కేంద్ర పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మంచి సమాజం రూపొందాలంటే మంచి విద్యా వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం రాయలపేట ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యాభివృద్ధిలో సమాజం కీలక భాగస్వామి కావాలన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు పాఠశాల మధ్య ఒక దృఢమైన బంధాన్ని ఏర్పరచడానికి ఉద్దేశించిన కీలకమైన కార్యక్రమమే పిటిఎం (పేరెంట్స్, టీచర్స్ మీటింగ్) అని పేర్కొన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్య బలోపేతానికి తీసుకుంటున్న నిర్ణయాలలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులను భాగస్వామ్యులు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యాపరంగా ప్రవర్తన పరంగా ఏ స్థాయిలో ఉన్నారో మరియు సమాజం శాల పట్ల ఎలాంటి అవగాహన కలిగి ఉన్నారో తెలుసుకోవడానికి అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల 100% హాజరుతో పాటు ఉత్తీర్ణతే ఉపాధ్యాయుల లక్ష్యం కావాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ వంతు సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకుముందు విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలుఅందరిని ఆకట్టుకున్నాయి. ఇదే పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి పవన్ కళ్యాణ్ చిత్రీకరించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి బొమ్మను ఆయనకు బహుకరించగా ఆ విద్యార్థిని ఆయన అభినందించారు. తదనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు ఆయన చేతుల మీదుగా బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, నాయకులు ఆనంద్, చలపతి, సుధాకర్ రెడ్డి మురహర రెడ్డి, రోజా రెడ్డి,ఎంపీడీవో బాలాజీ, తహసిల్దార్ ప్రసన్న కుమార్,ఎంఈవోలు గోపాల్ రెడ్డి, తులసి రామ్, పాఠశాల హెచ్ఎం రత్నమ్మతో పాటు, పాఠశాల కమిటీ చైర్మన్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గా మండలం లోని తులసమ్మ గుడి అప్పినపల్లి లో పేరెంట్స్. టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది

# గుండుగోలు వంతెన నిర్మాణంపై తొలగిన సందిగ్ధత

**దెందులూరు డిసెంబర్ 7 నవభూమి** గుండుగొలను బ్రిడ్జి నిర్మాణ పనులు పై సందిగ్ధం ఏర్పడిన నేపథ్యంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్థానిక కూటమి నాయకులు మరియు నిర్మాణ సంస్థల ప్రతినిధులతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అదేవిధంగా బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా వాయిదా పడకుండా ఉండేలాగా సమన్వయం చేస్తూ సమస్యను అధిగమిస్తూ నిర్మాణ పనులు చేయాలని చెప్పి కాంట్రాక్టు సంస్థకు తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రయోజనిర్మాణ పనులు మందకొడిగా సాగాయని, దీనివలన ప్రస్తుతం రైతులు సాగు నీరు అందుకునే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.అదేవిధంగా ప్రముఖ కాంట్రాక్టర్ రవిచంద్రను, రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, నీటిపారుదల విషయంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేలాగా చర్యలు తీసుకుంటూ బ్రిడ్జి నిర్మాణ పనులు సత్వరం పూర్తి అయ్యేలాగా చూసేల కాంట్రాక్టర్ బి ఆర్ సి సంస్థల కాంట్రాక్టర్ వ్యూహకర్త . ఎలాంటి పనులైనా నాణ్యతతో అనుకున్న సమయానికి అనుకున్న టైం కి పనులు సమయానికి అందించగల నేర్పరి కలిగిన మంచి పేరు కలిగిన రవిచంద్రకు సైతం ఇంచార్జీ గా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ రవిచంద్రకు భాద్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెంట టిడిపి నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు. మాజీ సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు పర్వతనేని రామకృష్ణ. టిడిపి నేత భాయి రాంప్రసాద్. నున్న లక్ష్మణ్ బాబు. పలువురు టిడిపి నేతలు ఉన్నారు



